క్లుప్తంగా

నాగారం పీఆర్ డీఈఈగా బాబురావు



బాబురావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పంచాయతీరాజ్ ఏఈఈలు, సిబ్బంది

నాగారం : నాగారం మండల నూతన పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డీఈఈగా ఎల్.బాబురావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీఈఈ కొండయ్య బదిలీపై నారాయణఖేడ్‌కు వెళ్లగా ఆయన స్థానంలో ఆత్మకూరు మండలంలో పనిచేస్తున్న ఎల్. బాబురావు డీఈఈగా పదోన్నతిపై నాగారం మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా నాగారం, అర్వపల్లి, తిరుమలగిరి మండలాల పంచాయతీరాజ్ ఏఈఈలు అశోక్‌కుమార్, రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచార్యులు, సిబ్బంది నాగార్జున, రవీందర్, కృష్ణమూర్తిలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

చెత్తకుండీలు ఏర్పాటు చేయాలి

అర్వపల్లి : రెండు జాతీయ రహదారుల కూడలి అయిన అర్వపల్లిలోని వైజంక్షన్‌తోపాటు ప్రధాన రహదారుల వెంట చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని పూలే అంబేడ్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపకుడు ఈదురు వీరపాపయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. చెత్తకుండీలు లేక రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను పడవేస్తున్నారని తెలిపారు. చెత్తకుండీలు ఉంటే దుకాణదారులు, వీధివ్యాపారులు చెత్తను కుండీలలో వేసే అవకాశం ఉండేదని చెప్పారు. ఇప్పటికైనా చెత్తకుండీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



మృతురాలి కుటుంబీకులను పరామర్శిస్తున్న యోగానందచారి

అర్వపల్లి : కాసర్లపహాడ్‌కు చెందిన మాచర్ల చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని సోమవారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బొల్లం లింగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగుంట్ల రవి, వేముల రమేష్, యుగంధర్, వేముల ఉపేందర్, అజీం, అల్లెయ్య, మల్లయ్య, శ్రీరాములు, నాగార్జున, అమీనుద్దీన్ పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

సూర్యాపేట : రాయినిగూడెం సమీపంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో బీ ఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సోమవారం సిగ్నేచర్ డే, వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు గత నాలుగు ఏళ్ల కాలంలో సాధించిన అకడమిక్ విజయాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, టీచింగ్ సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాసేవలో ప్రజాప్రతినిధులే కీలకం

- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



ఎంపీటీసీ సభ్యులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : ప్రజాసేవలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారులు నిబద్ధతతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రజలకు సేవ చేసేవారు శాశ్వతంగా నిలబడతారని, నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలోనే ఆత్మకూరు మండలం అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందని అన్నారు. అనంతరం ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకున్న మండల ప్రాదేశిక సభ్యులకు మండల అభివృద్ధి అధికారి ఎండీ హసీం నేతృత్వంలో వీడ్కోలు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి వారిని శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, ఎంపీపీ మర్ల స్వర్ణలతా చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల వెంకన్న, ఎంపీడీఓ ఎండీ హసీం, తహసీల్దార్ వినోద్ కుమార్, ఏఓ దివ్య, ఎంపీఓ సంజీవ, ఏపీఓ ఈశ్వర్, ఏపీఎం మంజుల, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువ కింద భూములు కోల్పోయిన రైతులకు ఆర్థికసాయం అందించాలని కోరుతూ కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు బాధిత రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2010లో అప్పటి ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ ఏర్పాటుకు రైతుల నుంచి భూసేకరణ చేసిందని తెలిపారు. కాలువ నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ నేటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి భూమిని కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు యారాల రాంరెడ్డి, ఆకుల వెంకటయ్య, పూలమ్మ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకోవాలి



వినతిప్రతం అందజేస్తున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట : ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రభుత్వ భూమి పరిరక్షణ సమితి కన్వీనర్ మామిడి అంబేడ్కర్ సోమవారం ఆర్డీఓ వేణుమాధవ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలోని 2ఎకరాల 9గుంటల ప్రభుత్వ భూమిని వెంటనే పేదలకు పంచాలని కోరారు. హిందూ శ్మశాన వాటిక, క్రిస్టియన్ శ్మశాన వాటికలకు కేటాయించిన 9ఎకరాల 37గుంటల భూమిలో సుమారు 30గుంటల భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. అధికారులు స్పందించి శ్మశాన వాటిక చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని తెలిపారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

24వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి



ధర్నా చేస్తున్న నిరుద్యోగులు

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వం మెగా డీఎస్సీ వేసి 24వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయం సమీపంలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడారు. డీఎస్సీ పరీక్షను డిసెంబర్‌లో నిర్వహించాలని కోరారు. నిరుద్యోగులకు ఆటంకంగా పరిణమించిన 46 నంబర్ జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ గాంధీ ఆస్పత్రి వద్ద నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్‌కు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న, జేఏసీ నాయకులు పి.శ్రీనివాస్, వి. శ్రవణ్ పి. నరేష్, విఠల్, సత్య, భవానీ, జ్యోత్స్న, నాజియా పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా శ్రీను



బిక్కి శ్రీను

నాగారం : పసునూర్‌లో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నికల అధికారి మద్దికుంట్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీ చైర్మన్‌గా బిక్కి శ్రీను నాలుగవసారి ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా దండా సోమిరెడ్డి, ఉర్కారి గోపి, నరాల అశోక్, కర్రయ్య, మామిడి చంద్రు, నల్లగంటి సోమయ్య, మామిడి సోమయ్య, చిత్తలూరి చంద్రయ్య, మల్లేపాక వెంకటమ్మ, గొలుసుల సోమయ్యలను ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన బిక్కి శ్రీనును మండల కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీను, కదారి సోమయ్య, చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి శివ, కొమ్ము యాకస్వామి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరాల లింగయ్య, చిత్తలూరి సత్తయ్య, పాల ఉత్పత్తిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవం



బొల్లంపల్లిలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో విశాలక్షి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహాన్యాస పూర్వక రుద్రాభిశేకం, రుద్రహోమం, బలిహరణ, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మోత్కూరు రాజుశర్మ, అర్చకుడు నెల్లుట్ల వెంకట్‌శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం పీఎస్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సాటిక సుధాకర్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవాన్ని సోమవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలు నాయక్, హెచ్ఎం జి.ఇందిర, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, జీసీడీఓ పూలన్, డీటీఎఫ్ జిల్లా నాయకులు దశరథ రామారావు, వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు సుబాని, డి.యాదగిరి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు



అనిరెడ్డిగూడెంలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



యల్లప్పకుంట తండాలో పూడిక తీసిన డ్రెయినేజీ

సాక్షి ఎఫెక్ట్..

పెన్‌పహాడ్ : ప్రత్యేక పాలనలో ప్రజల అవస్థలు అనే శీర్షికన సోమవారం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి మండల అధికారులు స్పందించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మండల పరిధిలోని అనిరెడ్డిగూడెం, యల్లప్పకుంట తండాల్లో మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. దోమల నివారణ కోసం బ్లీచింగ్ చల్లించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనులను ఎంపీడీఓ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందిస్తాం

- ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్



మద్దిరాలలో కస్తూరిబా పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరిలో విద్యార్థిని సాయిశ్రీజను అభినందిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : అర్హులైన రైతులకే రైతు భరోసా వర్తిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అర్వపల్లిలో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల ఎకరాల భూములున్న, అమెరికాలో ఉండే రైతులకు కూడా రైతు బంధు అమలు చేశారని, దీంతో పేదలకు తీవ్రంగా నష్టం జరిగిందని తెలిపారు. అర్హులైన వారికి రైతు భరోసా ఇవ్వడం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సీఈఓ మేడబోయిన రామస్వామి, తిమ్మాపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, బైరబోయిన మహరాజు, సైదులు, అలువాల వెంకటస్వామి, జీడి వీరస్వామి, దాసరి సోమయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, కె.మల్లయ్య, గంగదెరి శ్రీనివాస్, ఉదయ్, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సర్వశిక్షా అభియాన్ నిధులు రూ.4.43కోట్లతో నిర్మించిన కస్తూరిబా పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ పాఠశాల ప్రహరీకి తక్షణమే రూ.82లక్షల నిధులను మంజూరు చేయిస్తానని తెలిపారు. పాఠశాలకు వెళ్లే దారి బురదమయంగా ఉండటంతో సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యా రంగానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, రేట్నేని శ్రీనివాస్, మాన్‌సింగ్, భిక్షపతి, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ఓ తేజశ్రీ, డీఈ రమేష్, ఏఈ ఓబులేష్, సీడీసీఓ పూలన్, ఎంఈఓ రాములునాయక్, గుడ్ల వెంకన్న, మల్లారెడ్డి, పాలబిందెల శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీటీసీ ఏలేటి ఉమా మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాతూరి లక్ష్మీ ఉపేందర్‌రెడ్డి, వార్డు మెంబర్ ఆకుల రమేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, గుడ్ల వెంకన్న, మోడెం వెంకన్న, శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి అండగా ఎమ్మెల్యే

నాగారం : నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన మల్లేపాక శ్రీను కుమార్తె మల్లేపాక సాయిశ్రీజ తమిళనాడులోని సెంట్రల్ యూనివర్శిటీలో మెడికల్ విభాగంలో పీజీ సీటు సాధించింది. ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పేద విద్యార్థినికి రూ.25,000 ఆర్థికసాయం అందజేశా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



భానుపురి : మాట్లాడుతున్న దోసపాటి గోపాల్



తిరుమలగిరి : డీఎంహెచ్ఓను, డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



భానుపురి : డాక్టర్లను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

సూర్యాపేట : లయన్స్ కంటి ఆస్పత్రిలో రోగులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ అన్నారు. సోమవారం స్థానిక లయన్స్ కంటి ఆస్పత్రి నూతన చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. గతంలో వారంలో రెండు రోజులు మాత్రమే కంటి ఆపరేషన్లు జరిగేవని, ఇకపై ప్రతిరోజూ నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటి ఆస్పత్రి సెక్రటరి ఉప్పల రాజేంద్రప్రసాద్, కోశాధికారి చిలుముల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నూకల వెంకట్‌రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరి ఈగా దయాకర్‌గుప్త, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పటేల్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

భానుపురి : లక్షలాది మంది ప్రజలకు డాక్టర్లు నిరంతరం వైద్యసేవలు అందిస్తున్నారని వాసవీ క్లబ్ అధ్యక్షుడు చల్లా లక్ష్మయ్య అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా వాసవీ క్లబ్, ఇతర క్లబ్‌ల ఆధ్వర్యంలో పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి తోట రమేష్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, బిక్కుమళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలోని డాక్టర్లకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉచిత ఓపీ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ కోటాచలం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి డాక్టర్ మల్లెల వందన, స్టార్ హాస్పిటల్ డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ విజయేందర్, డాక్టర్ అనిల్, డాక్టర్ రాజ్, గ్రామీణ వైద్యులు రామచంద్రన్ గౌడ్, గిరి గౌడ్, సుందర్‌చంద్రారెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ డాక్టర్ రమేష్, కాకి వెంకట్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, పద్మారెడ్డి, అయిత శ్రీనివాస్, స్టార్ హాస్పిటల్ డైరెక్టర్ అంబేద్కర్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, నర్సింగ్ ఆఫీసర్ సుభద్ర, నరసింహారెడ్డి, తేజస్, రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మల్లెల వందనను వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

పెన్‌పహాడ్ : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ : సమాజంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఆధ్వర్యంలో సమతా పారామెడికల్ కళాశాల ఆవరణలో వైద్యులను ఘనంగా సన్మానించారు. సూర్యాపేటలోని విజయకృష్ణ నర్సింగ్ హోం డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి, గుండె స్పెషలిస్టు కటకం అనిల్‌కుమార్, మండలవైద్యాధికారి అశ్రితారెడ్డి, పశువైద్యాధికారి రవికుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, బంధు కృష్ణయ్య, నాగం సుధీర్‌రెడ్డి, షేక్ నాగుల్ మీరా, సాబాది వెంకట్‌రెడ్డి, బాషనపల్లి మల్లయ్య, కోనం గంగరాజు, బయ్యా రవీందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నూతనకల్‌లో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు



పెన్‌పహాడ్ : పీహెచ్‌సీలో కేక్ కట్ చేస్తున్న వైద్యసిబ్బంది

వికాస్ ఫార్మసీలో 44మంది విద్యార్థులకు ర్యాంకులు

సూర్యాపేట : ఈ ఏడాది పీజీఈసెట్–2024 ఎంట్రెన్స్ పరీక్షా ఫలితాల్లో స్థానిక వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన 44మంది బీ ఫార్మసీ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ రమేష్ ఆడెపు తెలిపారు. వచ్చే నెలలో జరిగే పీజీఈసెట్ కౌన్సిలింగ్‌లో తమ విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. 20 ఏళ్ల నుంచి తమ కళాశాల నుంచి వందల మంది విద్యార్థులు పీజీఈసెట్‌లో మంచి ర్యాంకులు పొందుతున్నారని తెలిపారు. పీజీఈసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, నాయకులు

అనంతగిరి : మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలాన్ని కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడారు. సర్వే నంబర్ 1470లోని స్థలాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, తహసీల్దార్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండపల్లి వాసు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, మట్టపల్లి రామకోటయ్య, కొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ



తిమ్మాపురంలో మాట్లాడుతున్న చైర్మన్ మంగమ్మ



అనంతారంలో మాట్లాడుతున్న డీసీఓ పద్మ

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం పీఏసీఎస్ కార్యాలయంలో సోమవారం రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మారిపెద్ది మంగమ్మ, జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌కుమార్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య, సీఈఓ ఊర సత్యనారాయణ, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతుభరోసా పథకం అమలుపై అనంతారంలోని నారాయణగూడెం సొసైటీ, మండల కేంద్రంలోని చీదెళ్ల సొసైటీల ఆధ్వర్యంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఓ పద్మ, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకి రాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ, వ్యవసాయ అధికారి కృష్ణసందీప్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, ఎంపీటీసీ రేవతి, సీఈఓలు ఆలకుంట్ల సైదులు, సోమ్లా పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న కడియం కుమార్

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేటికీ జారీ చేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామ ని చెప్పి అమలు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కండే భిక్షం, వెంకటేశ్వర్లు, రాములు, స్వరూప, పద్మ, రాములమ్మ, యాదమ్మ, పుల్లయ్య, వీరయ్య, అంజయ్య, మల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

4న కొమురయ్య వర్ధంతి సభ

మద్దిరాల : తుంగతుర్తిలో 4వ తేదీన నిర్వహించే దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య అన్నారు. సోమవారం రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గోగుల వీరబాబు, భాస్కర్, సోమన్న, ముత్తయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.